

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 8 సెప్టెంబర్ 2025    4 పేజీలు




### కన్నుల పండుగగా సాగిన
# నవరాత్రి వేడుకలు..!
#### - గణనాథుల నిమజ్జోత్సవానికి భారీ ఏర్పాట్లు చేసిన అన్ని శాఖల అధికారులు
#### - హోరెత్తిన యువత, ఉవ్వెత్తున కేరింత





**సూర్య ఎల్లారెడ్డి**

నిమజ్జనోత్సాహం యువతతో వెల్లువెత్తింది. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో వందలాదిమంది భక్తజనులు గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో మార్మోగింది. ఆబాల గోపాలమంత పెద్ద పురవీధుల్లో నుండి ప్రధాన రహదారి పైకి చేరుకున్నాయి అక్కడి నుండి గణనాధుల ప్రయాణం చెరువు బాటపట్టింది. తొమ్మిది రోజులపాటు వివిధ ప్రాంతాల్లో, వార్డులలో, ఘనమైన పూజలందుకున్న గణనాథుల శోభా యాత్ర ను తిలకించడానికి తరలివచ్చిన చుట్టూ పక్కల గ్రామాల భక్తకోటి ఆనందోత్సాహాల నడుమ గంగమ్మ ఒడికి గణనాధులు చేరారు నిమజ్జనోత్సవం సందర్భంగా ఉదయం నుంచే పట్టణకేంద్రం గణేశుని ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వివిధ యువజన సంఘాల, హైందవ, గౌడ్స్ గల్లి, సాతల్లి బేస్, సుమార్ పేట్ బేస్, కళ్యాణి బేస్, పన్నాలాల్ కాలనీ, (మిగతా 2లో)





# నిజాంసాగర్ నిజాం కల
### - కళా నైపుణ్యం అద్భుతం
### - చెక్కుచెదరని ప్రాజెక్టు కట్టడం

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ రాష్ట్రాన్ని పాలించిన నిజాం ప్రభుత్వం నిర్మించింది. నిజాం సాగర్ ప్రాజెక్టును నిర్మించిన రాజు నవాబ్ ఉస్మాన్ అలీ ఖాన్. ప్రాజెక్టు నిర్మాణమునకు నవాబ్ జంగ్ బహదూర్ ప్రధాన ఇంజనీర్. నిజాంసాగర్ ప్రాజెక్టును ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మంజీరా నదిపై నిర్మించారు. ప్రాజెక్టు నిర్మాణం 1923లో ప్రారంభమై 1931 సంవత్సరంలో పూర్తయింది. 8 సంవత్సరాల లోనే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఉప కాలువల వ్యవస్థను 1935 (మిగతా 2లో)





### చంద్రగ్రహణం సందర్భంగా
# ఆలయాలు మూసివేత

**సూర్య- బిక్కనూర్**

సంపూర్ణ సూర్యగ్రహణం సందర్భంగా ఆదివారం మండల కేంద్ర శివారులోని దక్షిణా కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయాన్ని ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆలయ ద్వారా బంధనం చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని తెల్లవారుజాము వరకు మూసి ఉంచనున్నట్లు, తిరిగి నేడు సోమవారం ఉదయం 5 గంటలకు సంప్రోక్షణ నిర్వహించి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



### విద్యార్థులకు అన్ని
# వసతులు కల్పించాలి
### - మంత్రులు

**సూర్య- బిక్కనూర్**

ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించిందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, వాకాటి శ్రీహరిలు చెప్పారు. ఆదివారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందుతున్న విద్య, ఆహారాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని, అందుకు అనుగణంగా ఉపాధ్యాయులు విద్యార్థినిలకు బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు ఉన్నారు.





### బీసీ డిక్లరేషన్ సభాస్థలిని పరిశీలించిన
# మంత్రుల బృందం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీసీ డిక్లరేషన్ అమలు సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కాంగ్రెస్? పార్టీ సిద్ధమైంది. ఈనెల 15న కామారెడ్డి పట్టణంలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రానికి ఐదుగురు మంత్రుల బృందం చేరుకుంది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ.వాకాటి శ్రీహరి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం, డిగ్రీ కళాశాల మైదానాలను పరిశీలించారు.ముందుగా ఇందిరాగాంధీ స్టేడియంను మంత్రులు పరిశీలించారు. లక్ష మందితో సభ నిర్వహించాలని ప్లాన్ చేయడంతో జనాలకు స్టేడియం సరిపోదని భావించారు. దాంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని మంత్రుల బృందం పరిశీలించింది. జనాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసేందుకు కళాశాల (మిగతా 2లో)

# కన్నుల పండుగగా సాగిన నవరాత్రి వేడుకలు..!

(మొదటి పేజీ తరువాయి)

ముద్రాజ్ సంఘం, పద్మశాలి యువజన సంఘం, లొద్ద గల్లి, మంత్రి గూడెం, బీసీ కాలనీ, పోచమ్మ గుడి, టీచర్స్ కాలనీ, నయా బాధి, గాంధీనగర్, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్, శివాజీ చౌక్, స్థానిక వైశ్య భవన్, బిందర్, ల తో పాటు ఆయా వార్డులలో వెలిసిన గణనాథులు వద్ద ఆటపాటలతో, కోలాటాలతో, నృత్యప్రదర్శనలతో, భజనలతో పట్టణ కేంద్రంలోని వివిధ వాడల నుంచి తరలివచ్చే గణనాధులతో శోభాయమానమైంది. ఉదయమే బయలుదేరిన మహాగణంతుల నిమజ్జన వేడుకలు, పురవీధుల నుండి ప్రధాన రహదారిపైకి చేరుకున్నాయి గణనాథుల నిమజ్జనం కొరకు పెద్ద చెరువు వద్ద పురపాలక కమిషనర్ మహేష్ ఆధ్వర్యంలో పురపాలక సిబ్బంది తో మండప నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున భారీ కేట్లను ఏర్పాటు చేశారు,మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గణనాధుల నిమజ్జనోత్సవం ముగిశాయి. 15,నుండి18 అడుగుల గణనాథుల విగ్రహాలు పూర్తిగా నీటిలో భారీ క్రేన్ సహాయంతో విగ్రహాలు మునిగే విధంగా ఏర్పాటు చేశారు పరిపూర్ణమైన నిమజ్జనాన్ని కనులారా వీక్షించిన భక్తులు గొప్ప అదృష్టంగా భావించారు. వందలాదిమంది భక్తజనులు తరలిరాగ మండపాల నిర్వాహకులు గణనాథులను ఏట్టకేలకు గంగమ్మ ఓడీ లోకి చేర్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ, అధికారులు పురపాలక శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు గజ ఈతగాళ్లు , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ నిజాం కల

(మొదటి పేజీ తరువాయి)

లో పూర్తి చేశారు. ప్రాజెక్టు నిర్మాణమునకు రాళ్లను జుక్కల్ నియోజకవర్గం లోని గంగర్లగుట్ట, బిచ్కుంద మండలం అంజనీ గ్రామం నుండి తీసుకొచ్చి ప్రాజెక్టు నిర్మాణం నకు వినియోగించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సున్నం, కంకరను జుక్కల్, అంజని గ్రామాల నుండి రైలు ద్వారా తరలించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నకు రూ 182.09 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేశారు. ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి 183.73 లక్షల రూపాయలతో నిర్మించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం సమయంలో 28 వరద గేట్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క వరద గేటు యొక్క వెడల్పు 40 అడుగులు, ఎత్తు 20 అడుగులు ఉంది. ఒక్క వరద గేటు యొక్క బరువు 22 టన్నులు. దాని కౌంటర్ బరువు 44 టన్నులు. ప్రాజెక్టు నిర్మాణంలో 40 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా 326 గ్రామాలు లబ్ధి పొందాయి. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిన తర్వాత రైతుల నుండి ఎకరానికి 16 రూపాయల చొప్పున శిస్తును విధించేవారు. నిజాంసాగర్ డ్యాం యొక్క పొడవు 5.63 కిలోమీటర్లు. ప్రధాన కాలువ పొడవు 155 కిలోమీటర్లు. ప్రధాన కాలువ యొక్క నీటి ప్రవాహక సామర్థ్యం 3.400 క్యూసెక్కులు. పంపిణీ కాలువలు పిల్ల కాలువల పొడవు 1700 కిలోమీటర్లు. డ్యాం నిర్మాణం ఎత్తు 45.95 మీటర్లు.(150 అడుగులు). ఈ ప్రాజెక్టు కింద నిర్మాణ సమయమున 2 లక్షల 75 వేల ఎకరాములకు నీరు అందించేందుకు స్థిరీకరించినైనది. ఈ ప్రాజెక్టు యొక్క పరివాహక ప్రాంత విస్తీర్ణము 21 వేల 693 చదరపు కిలోమీటర్లు. మొదట ప్రాజెక్టు నీటిమట్ట సామర్థ్యం 29.2 శతకోటి ఘనపుట్టడుగులు. ప్రాజెక్టులో పూడిక చేరుట కారణంగా ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 11.2 శతకోటి ఘనపుటడుగులకు పడిపోయింది. 1974- 1978 సంవత్సరంలో గేట్ల ఎత్తును 4.5 అడుగులు పెంచడం ద్వారా ప్రాజెక్టు నీటి సామర్థ్యం 17.80 శతకోటి ఘణపుటడుగులు పెరిగింది. అదనంగా 20 వరద గేట్లను ఏర్పాటు చేయడం వల్ల ప్రాజెక్టు యొక్క వరద గేట్ల సంఖ్య 48 కి చేరింది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ముంపు ప్రాంత భూమి ఆయకట్టును తొలగించిన తర్వాత ప్రాజెక్టు కింద రెండు లక్షల 31 వేల 339 ఎకరములు పున స్థిరీకరించారు. 4 లక్షల 32 వేల 806 క్యూసెక్కుల వరద నీటిని ప్రాజెక్టు గేట్ల ద్వారా 19 ఆగస్టు 1962 సంవత్సరంలో విడుదల చేశారు. ప్రాజెక్టు నీటి నిల్వ విస్తీర్ణ వైశాల్యం 36 వేల 151 ఎకరములు. ఈ ప్రాజెక్టు గ్రానైట్ రాళ్లు సుర్కి మోర్టారుతో నిర్మించారు. ప్రధాన కాలువకు 82 పంపిణీ కాలువలు ఉన్నాయి. ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల చేసినప్పుడు జల విద్యుత్ కేంద్రంలో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. ప్రాజెక్టు గుల్గస్తు వద్ద ప్రాజెక్టు నిర్మాణ రూపకర్త అయిన ఇంజనీర్ నవాబ్ జంగ్ బహదూర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నిజాం సాగర్ ప్రాజెక్టు నీటితో నిండి నిండు కుండల జలకళలాడుతోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు నిజాంసాగర్ ప్రాజెక్టు గొప్ప వరం. ఆదివారం సెలవు దినం కావడంతో ప్రాజెక్టుపై పర్యాటకుల సందడి నెలకొంది. ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి కాకుండా పక్క రాష్ట్రాల నుండి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తూ ఉండడంతో ప్రాజెక్టుపై పర్యటకు తాకిడి ఎక్కువైంది.

# నీట మునిగిన ఎత్తిపోతల పంప్ హౌస్..

## - మరమ్మత్తులు చేయించాలని ఎమ్మెల్యేను కలిసిన రైతులు..

**సూర్య- నవీపేట్**

నాళేశ్వర్ శివారులో గోదావరి నది పై 2 కోట్ల 60 లక్షల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకం భారీ వర్షాలకు గోదావరి నదికి వరద పోటెత్తడంతో పూర్తిగా నీట మునిగింది. పూర్తిగా నీట మునగడంతో ఎత్తిపోతల పంపు హౌస్ మోటార్ లు, ట్రాన్స్ఫార్మర్ చెడిపోయాయి. మరమ్మత్తులు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆయకట్టు రైతులు ఆదివారం ఉదయం కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి ఎత్తిపోతల పథకం పంపు హౌస్ మోటార్లతోపాటు ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఈ యొక్క ఎత్తిపోతల పథకం నాళేశ్వర్, తుంగిని గ్రామాలకు సంబంధించి 1694 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. అలాంటిది పొట్ట దశలో ఉన్న పంటలు చేతికందే సమయంలో చెడిపోవడంతో పంటలను ఎలా రక్షించుకోవాలి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వరదల వల్ల కొంత నష్టపోయిన రైతులు మండుతున్న ఎండలను చూసి ఈ పది రోజులలో వర్షాలు కురువకపోతే మిగతాది ఎక్కడ కోల్పోవలసి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.



**- ఎత్తిపోతల పథకం ఏఈ ప్రణయ్ రెడ్డిని వివరణ ప్రకారం...**

ఎత్తిపోతల పథకం యొక్క మరమ్మత్తుల వ్యయం అంచనా కొరకు ప్రతిపాదనలు పంపించామని మంజూరు కాగానే పనులు మొదలు పెడతామని అన్నారు. మరమ్మత్తులు పూర్తి చేయాలంటే నెల రోజులకు పైనే సమయం పడుతుందని తెలిపారు. ప్యానెల్ బోర్డులు, మోటర్లు నీట మునిగి పూర్తిగా చెడిపోయాయని సుమారు 10 లక్షల వరకు వ్యయం ఖర్చవుతుందని అన్నారు. పంపిన ప్రతిపాదనలు మంజూరు కాగానే పనులు మొదలు పెడతామని తెలిపారు. ఆయకట్టు రైతు తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరీన్ మాట్లాడుతూ.. ఎత్తిపోతల పథకం నీటి సరఫరకు సంబంధించి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడితే మరమ్మత్తులు పూర్తి చేయడానికి ఒక నెలకు పైనే సమయం పడుతుందని అన్నారని. పంటలు చేతికొచ్చే దశలో ఉన్నందువల్ల నీటి ఎద్దడి ఏర్పడితే రైతులు భారీగా నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికే వరదలతో కొంత నష్టపోయామని అన్నారు. ఎత్తిపోతల పథకం పై చాలా మంది రైతులు ఆధారపడి ఉన్నారని సకాలంలో మరమ్మత్తులు చేపట్టకపోతే ఆయకట్టు రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవ చూపి సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తులు చేయించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్, ఎత్తిపోతల పథకం డైరెక్టర్లు శ్రీకాంత్, గణేష్, ద్యాగ కిరణ్, బాబు, కాంతారావు, దత్తు, గంగాధర్ తోపాటు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



# బీసీ డిక్లరేషన్ సభాస్థలిని పరిశీలించిన మంత్రుల బృందం

(మొదటి పేజీ తరువాయి)

మైదానం అనువుగా ఉంటుందని నిర్ణయించారు. మైదానం మొత్తం కలియ తిరుగుతూ ఎక్కడెక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయాలో చర్చించారు. డిగ్రీ కళాశాలలో సభ ఏర్పాటు చేసి ఇందిరాగాంధీ స్టేడియంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేసే అవకాశం ఉంధన్నారు.గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్? పార్టీ అనేక హామీలిచ్చింది. అధికారంలోకి వస్తే 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చింది.అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్?పై అసెంబ్లీలో తీర్మానం చేసిన ప్రభుత్వం గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. ప్రస్తుతం బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్?లో ఉంది. బీసీ రిజర్వేషన్ అమలుకు కేంద్రం అడ్డుపడితే ఆ నెపం కేంద్రంపై నెట్టేసి స్థానిక ఎన్నికల్లో ప్రచారం చేసుకునేలా కాంగ్రెస్ ప్రణాళిక రచిస్తోంది. ఒకవేళ గవర్నర్ ఆమోదం పొందితే ఇచ్చిన హామీని అమలు చేశామని ప్రచారం చేసుకునేందుకు సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు మదన్మోహన్రావు, తోట లక్ష్మీ కాంతారావు, భూపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి పోచారం భాస్కర్ రెడ్డి కాసుల బాలరాజ్ మధ్య చంద్రకాంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కామారెడ్డి కాంగ్రెస్ కమిటీ పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకుడు మక్సుద్ అలీ మహమ్మద్ ఇలియాస్ ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందూర్ తిరుపతిగా పేరొందిన జెండా బాలాజీ

## - అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలో జెండా జాతర సందర్భంగా జెండా బాలాజీ ఆలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... జెండా బాలాజీ జాతర ఉత్సవాలకు వందేళ్ల ఘనమైన చరిత్ర ఉందన్నారు,ఇందూర్ జిల్లా ప్రజలు ఇందూర్ తిరుపతిగా జెండా గుడిని కొలువడం ఇక్కడ విశేషం అన్నారు.గోల్ హనుమాన్ వద్ద గల జెండా బాలాజీ మందిరంలో వారం రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి చివరి రోజు జెండాకు పూజలు చేసి అక్కడి నుండి పులాంగ్ వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి జాతరను ఘనంగా నిర్వహించడం అనవయితీగా వస్తుందని అన్నారు.కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా మరింత అభివృద్ధి చెందాలని,జిల్లా ప్రజలందరు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మీనారాయణ,ఇప్పకాయల కిషోర్,ఇల్లేందుల ప్రభాకర్,ఎంసాని రవీందర్,గుండ సతీష్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందరి సహకారంతోటే ఉత్తమ అవార్డు

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరి సహకారంతోనే తనకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిందని, ఉపాధ్యాయుడు స్వామి చెప్పారు. ఆదివారం మండలంలోని జంగంపల్లిలో స్థానిక మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు స్వామి మాట్లాడుతూ తోటి ఉపాధ్యాయులు, కుల సంఘ సభ్యుల సహకారంతో తాను ఈ స్థాయికి చేరుకున్నానని ఆయన చెప్పారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ స్వామి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించి, మున్నూరు కాపు సంఘ విద్యార్థులకు ఆదర్శంగా నిల్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియాలో బాన్సువాడ యువకుడుకి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు

**సూర్య బాన్సువాడ రూరల్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ఈసాబిన్ అలీకుమారుడు సాలంబిని ఈసాసౌదీ అరేబియాలోని ఖతర్ దేశంలో ఉపాధ్యా య వృత్తిలో తన ప్రతిభను కనబరిచి అక్కడి ఇండియ న్ కల్చర్ సెంటర్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు ను అందుకు న్నారు. విద్యారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించ గా,ఆయన ప్రతిభను అక్కడి భారతీయ సమాజం ప్రశంసిం చింది. ఈసందర్భంగా సాలంబిన్ ఈసా మాట్లా




డుతూ,కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన తనను అవార్డుతోసన్మానించినందుకు సంతోషంగాఉన్నానన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశ ఖ్యాతిని మరింత పెంపొందించేలా కృషి చేస్తానన్నారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాలేఖ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ కార్యదర్శి యండి దావుద్ పలువురు అభినందన లుతెలియజేసి ,భారత విద్యార్థులు, ఉపాధ్యా యులలో మంచి పేరు తెచ్చిన ఆయన సేవలను ప్రశంసించారు. సాలంబిన్ ఈసా ప్రతిభ భారతీయ యువతకు ఆదర్శంగా నిలిచింది.

## సమాజ సేవలో సిసిఆర్ సభ్యులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రామకృష్ణ మఠం హైదరాబాద్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది . ఇట్టి మెడికల్ క్యాంపుకు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కామారెడ్డి డివిజన్ సంస్థ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పౌర హక్కుల మరియు సమాచార హక్కు చట్ట పరిరక్షణకై నిరంతరం పోరాటం చేస్తూ సమాజ సేవలో కూడా ముందుం టుంది అని సౌత్ జోనల్ ఇంచార్జ్ కరీముద్దీన్ తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అలాగే దాదాపు 80మంది బాధితులకు ఆరోగ్య పరీక్షలు చేసి అలాగే మందులు ఇవ్వడం చాలా మంచి విషయం అని ఇట్టి విషయంలో రామకృష్ణ మఠం వారికి కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ నుంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజం రైట్స్ సంస్థ నుండి డిస్టిక్ ఇన్చార్జ్ శ్రావణ్ కుమార్ వసంత్ జాదవ్ మీడియా ఇన్చార్జ్ రాజు , రామకృష్ణ పాలుపంచుకోవడం జరిగింది.

## ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు

**- ఎంపీ సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామ ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి ఐదు లక్షల నిధులు మంజూరు చేసినందుకుగాను బిఆర్ఎస్ నాయకులు ముస్లిం మైనారిటీ. పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. చేపూర్ గ్రామంలో ఈద్గా ప్రహరీ గోడ పనులను బిఆర్ఎస్ నాయకుడు షాహిద్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేసిన ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. అంతేకాకుండా నిజామాబాద్ జిల్లాలో ఎంపీ నిధుల ద్వారా అనేక అభివృద్ధి పనులు చేయించడం ఎంతో హర్షనీయమన్నారు. మైనారిటీల కోసం వక్ఫ్ బోర్డు బిల్లుపై రాజ్యసభలో సైతం పోరాటం చేసిన వ్యక్తిగా ఆయన నిలిచి పోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మర్కస్ కమిటీ అధ్యక్షులు ముజాహిద్ ఖాన్, నజీబ్ ఖాన్, అజీమ్, మంజూ ర్ అలీ, ఫహజ్ అత్తర్, అజార్,అమీర్ అబ్బు, ఇర్షాద్, రిజ్వాన్ పాల్గొన్నారు.

## పి సి సి అధ్యక్షున్ని మర్యాద పూర్వకముగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరానికి విచ్చేసిన పిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలవడం జరిగింది. మరియు వారు పిసిసి చీఫ్ గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా వారిని శుభాకాంక్షలు తెలుపుతూ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ , మరియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు జివి రామకృష్ణ, మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్, మరియు నగర యూత్ కాంగ్రెస్ ప్రీతం మరియు నవాజ్, భాస్కర్, ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న గిరి ప్రదక్షిణ చేసిన కామారెడ్డి భక్తులు

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రతి నెల పౌర్ణమి రోజున "కొండగట్టు అంజన్న గిరి ప్రదక్షిణ" ను భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేస్తుం టారు . ఈ ఆదివారము పౌర్ణమి రోజున 32వ గిరిప్రదక్షిణ చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు సురేష్ మహా రాజ్ గురూజీ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా గిరిప్ర దక్షిణ కొనసాగింది . ఈ కార్యక్రమంలో కామారెడ్డి నుండి సుమారు 20 మంది భక్తులు కొండగట్టు గిరి ప్రదక్షణలో పాల్గొని వారి భక్తిని చాటుకు న్నారు , ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ ఇలానే ప్రతి పౌర్ణానికి కొండగట్టు నలుదిక్కుల నుం డి మరియు తెలంగాణలోని అన్ని ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని అనడానికి కామారెడ్డి భక్తులు ఉదాహరణ , భక్తులందరికీ అంజన్న కటాక్షం ఉంటుందని వారి యొక్క కుటుంబాలు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కొండ గట్టు అంజన్నను భక్తితో కొలుస్తున్నాం.. ఈ కార్యక్రమంలో భక్తులు లచ్చి రెడ్డి మహేందరూ రాము శ్రీనివాస్ దినేష్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మరియు అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని సురేష్ ఆత్మరామ్ గురుజి తెలియజేశారు... ఈ సందర్భంగా దాతలు గిరి ప్రదర్శనకు వచ్చే టువంటి భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అజ్మత్ ఖాన్‌కు సన్మానం

**సూర్య ఇందూర్**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మగుట్టలోని మున్నూరుకాపు సంఘం ప్రాంగణంలో విద్యా రంగానికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్‌కు చెందిన నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అజ్మత్ ఖాన్‌ను ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా గుర్తించి సన్మానం చేశారు. సొసైటీ అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విఠలరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు శాలువాలు,మేమంటలు, సర్టిఫికెట్లు అందజేశారు. అజ్మత్ ఖాన్ గత 21 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ,అనేకమంది క్రీడాకారులను జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అజ్మత్ ఖాన్, జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ నరేష్,నవ భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్, కరస్పాండెంట్ శ్రీదేవి లకు తన కృతజ్ఞతలు తెలిపారు.

## పోటీలో గెలిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో నవ చైతన్య గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక చవి తిని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్, జీకే పోటీలను నిర్వహి ంచారు. గెలిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ తరఫున బహుమతులను అందజేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలి పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్, సభ్యులు మేకల విట్టల్, రషీద్, సంతోష్, గణేష్ మండలి సభ్యులు శ్రీకాంత్, యోగి, నాగరాజు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**సూర్య,బీర్కూర్**




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిం చినటువంటి సన్మాన కార్యక్రమంలో బీర్కూరు మండలం కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజుకు సన్మానం నిర్వహించారు. ఉపాధ్యాయ దినో త్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందున రవీం ద్రాభారతిలో నిర్వహించినటువంటి సన్మాన కార్యక్ర మంలో సన్మానించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ తెలిపారు. ఆయన వెంట రవీందర్ జెట్టి, గాలయ్య, కొట్టురి సంతోష్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా ముగిసిన నిమజ్జన ప్రక్రియ

**సూర్య- నవీపేట్**



ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా విజయవంతంగా నిమజ్జన వేడుకలు పూర్తి చేసినట్లు తాహాసిల్దార్ వెంకటరమణ తెలిపా రు. 11 రోజులపాటు భక్తుల చేత పూజలు అందుకున్న గణనాథుల విగ్రహాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రకృతి ఒడి చేరినాయి. భారీ బందోబస్తు మధ్య వినాయక నిమజ్జన వేడుకల ప్రక్రియ యంచ శివారులో గల గోదావరి నది వంతెన వద్ద శనివారం మొదలై ఆదివారంతో ముగిసిందని ఆయన తెలిపినారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు పండగ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. 4 క్రేన్ల ద్వారా 409 వినాయక విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేసినట్లు తెలిపారు. ఉన్నత అధికారుల సహకారంతో నిమజ్జన ప్రక్రియ పూర్తి చేశామని, గోదావరి వంతెన వద్ద విధులు నిర్వహించిన వివిధ శాఖల అధికారులతో పాటు మండల వ్యాప్తంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపినారు.

## కట్టకింది తాండ రోడ్డు పనులను పరిశీలించిన ఆర్డిఓ పార్థసింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ కట్టకింద తండా రోడ్డు మరమ్మతు పనులను ఆదివారం ఆర్డీవో పార్థసింహారెడ్డి పరిశీలించారు. ఎల్లారెడ్డి- కామారెడ్డి మెయిన్ రోడ్ నుంచి రెండు కిలోమీటర్ల మేర రహదారిని ఏర్పాటు చేయాలని ఆర్డీవో పార్థసింహారెడ్డిని తండావాసులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఎల్లారెడ్డి మండలంలో కురిసిన భారీ వర్షాలకు పోటెత్తిన వరద కారణంగా కట్టకింది తండాకు వెళ్లే రహదారి కొట్టుకుపోయింది. దీంతో తండావా సులకు ఎల్లారెడ్డి కి రావడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం రోడ్డు మరమ్మతు పనులు జరుగుతుండగా.. ఆదివారం తండాకు వాసులు ఆర్డీవో పార్థ సింహారెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా.. తండావాసుల విజ్ఞప్తి మేరకు ఒకటి, రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో రోడ్డు పనులను పూర్తి చేసి తండావాసులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆర్డీవో తెలిపినట్లు తండావాసులు తెలిపారు.

## మత్తడి కట్టను పరిశీలించిన ఆర్డివో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండ లం లోని పోల్కం పేట్ గ్రామం లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరదలు వచ్చి పూర్తిగా ధ్వంసమైన గ్రామ సమీపంలోని మత్తడికట్టను ఆదివారం ఎల్లారెడ్డి ఆర్డివో పార్థసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన చెరువులు కుంటలకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి పంపించా మని తెలిపారు. అతి త్వరలోనే మత్తడికట్టకు మరమ్మత్తు పనులు ప్రారంభ మవుతాయన్నారు. వీరి వెంట తహసిల్దార్ సురేష్,ఎంపీడీవో నరేష్, ఎంపీ వో మలహరి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,గ్రామ కార్యదర్శి అశ్వక్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కామారెడ్డిలో "బిసి గర్జన " బహిరంగ సభ

**- 15వ తారీఖున జరిగే బిసి బహిరంగ సభ తో బండి సంజయ్, కిషన్ రెడ్డి నిజస్వరూపం బయట పెడతాము**
**- కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాల పార్టీ , బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తాం**
**- భాజాప్త బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం**

**సూర్య కామారెడ్డి టౌన్**

15వ తారీఖున జరిగే బహిరంగ సభ బాధ్యతలు షబ్బీర్ అలీ కి కామారెడ్డి పట్టణంలో ఆదివారం రోజున శుభం కన్వెన్షన్ హాలులో నిర్వహించిన బీసీ బిల్లు సభ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీతక్క, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ.. బీసీ ఉద్యమానికి ఊపిరి పోసింది సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. బీసీ డిక్లరేషన్ బిల్లు కామారెడ్డి లోని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది మరి అదే కామారెడ్డిలో అమలు చేసి సంబరాలు చేసుకుంటుంది కామారెడ్డి లో ఇచ్చిన వాగ్దానం అమలు కాబోతున్న సందర్భంగా కామారెడ్డి ప్రజలది మరియు నా అదృష్టంగా భావిస్తున్నా ఈ భారీ బహిరంగ సభను బీసీలు అనే కాకుండా ప్రతి ఒక్కరు హాజరై దీన్ని విజయవంతం చేయాలి బిజెపికి దేవుడి పేరు లేనిదే వాళ్లకు ఓట్లు రాలవన్నారు. శ్రీరాముడు, శివుడు, ఆంజనేయుని పేర్లతో తప్ప అభివృద్ధిపై ఓట్లు అడిగే పరిస్తితి లేదన్నారు. ఈ నెల 15 న కామారెడ్డిలో నిర్వహించే సభ ప్రతిష్టాత్మకమైందని, ఒక్కో కార్యకర్త 100 మందిని తీసుకువచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ
కనీవినీ ఎరుగని రీతిలో సభకామారెడ్డి పట్టణంలో ఈ నెల 15 న నిర్వహించే సభ కనీవినీ ఎరుగని రీతిలో ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జనగణన, కులగణన శాస్త్రీయ బద్దంగా చేశామని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కారుకూతలు కూసినా, కుట్రలు చేసినా, గుడ్డ కాల్చి మీద వేసినా చిత్తశుద్ధితో బీసీ బిల్లు తీర్మానం చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ముందుకు వెళ్తున్నామన్నారు.

సభను విజయవంతం చేయడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారుమంత్రి సీతక్క మాట్లాడుతూ నీతి, నిజాయితితో, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందన్నారు. కులగణనలలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదన్నారు. సోషల్ ఇంజనీర్, సోషల్ జస్టిస్ జరగాలని బీసీలకు పదవుల పంపకం చేశామని, బీసీలంతా కంకనబద్ధులై సభకు తరలిరావాలని కోరారు. ంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వంబీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదిస్తూ తీర్మానం చేసామన్నారు. తీర్మానాన్ని ఆమోదం కోసం గవర్నర్ కు పంపిస్తే అక్కడినుంచి రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్ళిందని, బిల్లు ఆమోదం చేయకుండా కేంద్రం మోకాలడ్డు పెడుతోందని తెలిపారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు సబందించిన బిల్లును కేంద్రం ఆపొద్దన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి ద్వారా ఎన్నికల్లో ప్రకటించామని, ఇచ్చిన హామీ ప్రకారం తీర్మానం చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బిల్లు ఆమోదం కోసం గవర్నర్ కు పంపితే దానిని కావాలని రాష్ట్రపతికి పంపారన్నారు. బిల్లు ఆమోదం కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా కూడా చేసామని, బీసీ బిల్లుకు ఇతర పార్టీలు మద్దతిచినా బీజేపీ అడ్డుపడుతోందన్నారు. బీసీల బిల్లుకు కేంద్రం చట్టం తేవాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు పోరాటం కోసం సమరభేరి మోగించాలని కామారెడ్డిలో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభ ద్వారా కేంద్రానికి సంకేతం పంపాలన్నారు. బీసీల బలం చూపేలా సభ విజయవంతం చేయాలని కోరారు. మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ



ఈ నెల కామారెడ్డిలో నిర్వహించే బీసీ సభ దద్దరిల్లిపోవాలని, దాంతో కేంద్రం గుండెల్లో రైళ్లు పరుగెత్తలని మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. బీసీల ఐక్యత మరోసారి ఛాటి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంత్ రావు, వెడ్మా బొజ్జ , ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాస్, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, ఆకుల లలిత, అరికెలా నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహ రెడ్డి

**సూర్య,లింగంపేట్**



ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోల్కంపేట్ గ్రామస్థుల కుఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహ రెడ్డి సూచించారు. అయన ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలోని రైతు వేదికలో రామకృష్ణ మఠం హైదరాబాద్ గ్రామ శ్రీ సేవ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా మానవతా దృక్పథంతో రామ కృష్ణ మఠం హైదరాబాద్ వారు నిస్వార్థంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆహ్వానం మేరకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో,డాక్టర్ సుష్మిత్,డాక్టర్ విజయ్ కుమార్, వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు చేసి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా రామకృష్ణ మఠం నిర్వాహకులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురైన దృశ్య వారికి వైద్య పరీక్షలు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆహ్వాన మేరకు ఒక మానవత దృక్పథంతో స్వచ్ఛందంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు, రాజకీ యాలకు అతీతంగా శిబిరం ఏర్పాటు చేశామన్నారు,ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. తమకు ఉన్న ఆరోగ్య సమస్యలను వైద్యులకు తెలియజేయడంతో దానికి అనుగుణంగానే వైద్యులు ఉచితంగా మందులు పంపిణీ చేసామన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 252 మంది ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారని వారందరికీ ఉచితంగానే మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య శిబిరంలో ఆర్డిఓ పార్థసింహారెడ్డి, ఎంపీడీవో నరేష్,వైద్యులతో బీపీ చెక్ చేయించుకుని గ్రామస్తులకు నమ్మకం కలిగించారు. ఈ ఆరోగ్య శిబిరంలో తహసీల్దార్ సురేష్,వైద్యాధికారిణి రాంబాయి, గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిఓ మలహరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,గ్రామ కార్యదర్శి అశ్వక్,రామకృష్ణ మఠం సభ్యులు వేణు,సత్యనారాయణ,శ్రీనివాస్, కామారెడ్డి మెడికల్ కాలేజ్ జూనియర్ వైద్య సిబ్బంది, ఎమ్మెల్,హెచ్పి గణేష్,ఎఎన్ఎం రజని,ఆశా కార్యకర్త సరస్వతి,గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## "అమ్మతో అనుబంధం" పుస్తకాన్ని ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**- ప్రొఫెసర్ లింబాద్రి మాతృ మూర్తి సంస్కరణ సభలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి గారి సంస్కరణ సభ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ లింబాద్రి రచించిన అమ్మతో అనుబంధం అనే పుస్తకాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన సందర్భంగా మాట్లాడుతూ పిల్లలపైన తల్లిదండ్రుల ప్రేమ వేల కట్టలేమని, పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా పిల్లలకి నాణ్యమైన విద్య అందించినప్పుడే సమాజంలో వారు సేవ చేస్తారని అని అన్నారు. కొంతమంది పిల్లలకు డబ్బులు సంపాదిస్తారు కానీ విద్యాబుద్ధులు జ్ఞానాన్ని సంపాదించలేక పోతారని అన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు మంచి జ్ఞానాన్ని అందిస్తే వారు ఉన్నత శిఖరాలు ఎక్కి, ఇతరులకు కూడా సహాయాన్ని చేయడంలో ముందుంటారని అన్నారు. ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి చదువుకోకపోయినా నా పిల్లలు విద్యావంతులు కావాలని దురదృష్టి ఆలోచించి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించి, రాష్ట్ర విద్యా మండలి చైర్మన్ గా ప్రొఫెసర్ లింబాద్రిని చూడడంలో ఆమెకు ఎంతో సంతోషంగా ఉండేదని అన్నారు. వారి కుటుంబంలో ఉన్న అందరికీ ఉన్నత చదువులు చదివిపించి, రావుట గ్రామానికి జిల్లాకు రాష్ట్రానికి పేరు తెచ్చిందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకి విద్య అందించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. సమాజంలో పిల్లలు చెడు అలవాట్లకు పడకుండా చూడాలని అన్నారు. గ్రామంలో చాలా మందిని పెద్దమనుషులను చూస్తామని వారి నుండి మనము ఎంతో నేర్చుకోవాలని అన్నారు, వారు అనుభవించిన అనుభవాలతో మనకు నేర్పి మన పిల్లలను కూడా అలాగే చేయాలని వారు చెప్తా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లింబాద్రి,డాక్టర్ సుదర్శన్, ఏ ఎం సీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజవర్గ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ప్రొఫెసర్ లింబాద్రి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మ ఓడిలోకి వెళ్లి రావయ్య గణపయ్య

### -ఘనంగా గణనాథుల నిమజ్జనం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఆదివారం గ్రామస్తులు,యువజన సంఘాలు, ఏర్పాటుచేసిన గణనాథులను ఆదివారం భక్తిశ్రద్ధలతో స్థానిక పెద్దవాగులో నిమజ్జనం చేశారు. గత పన్నెండు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు తీశారు. మహిళలు, యువకులు, గ్రామస్తులు, ఆనందోత్సవాల మధ్య డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ గంగమ్మ ఒడిలోకి వెళ్లి రావయ్య ఓ బొజ్జ గణపయ్య అంటు సాగనంపుతూ పూజలు చేసి వాగులో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న లక్ష్మిని పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**సూర్య మోపాల్**



సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ర్యాక లక్ష్మి గత కొన్ని నెలల నుండి క్యాన్సర్ తో బాధపడుతుంది. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ర్యాక లక్ష్మిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి పరామర్శించారు. లక్ష్మికి క్యాన్సర్ వ్యాధి నయం కోసం ప్రభుత్వం నుండి ఎల్ఓసి ద్వారా డబ్బులు ఇప్పించడం జరిగిందని, ఇంకా ఆమె చికిత్సకు కావాల్సిన ఖర్చులను ఎల్ఓసి ద్వారా ఇప్పిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ ముప్పుగంగారెడ్డి, అధ్యక్షుడు రవి, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.